UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee 9440016343

P. Babu Reddy 9490300650

ప్రచురణార్థం

తేది: 29.02.2020

# ముఖ్యమంత్రి హామీలు అమలు చేయాలి

## మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రాల్లో యుటియఫ్ ర్యాలీలు

**ఎన్నికల మానిఫెస్టోలో ముఖ్యమంత్రిగారు ఉద్యోగులకు సిపిఎస్ రద్దు, సకాలంలో పిఆర్‌సి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.**

పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన నెలలోగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని ప్రకటించారు. మంత్రుల కమిటీ, అధికారుల కమిటీలు వేశారు. ఆ కమిటీలు ఇప్పటివరకు ఏలాంటి సూచనలు చేయలేదు. కమిటీలతో కాలయాపన లేకుండా సిపిఎస్ రద్దుచేసి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి.

రెండవ హామీ 27% ఐ.ఆర్.తో సకాలంలో పిఆర్‌సి అమలు చేస్తాం. 27 శాతం ఐ.ఆర్. మంజూరు చేసారుతప్ప పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకోలేదు. పిఆర్‌సి కమిటీకి కాలం పొడిగించుకుంటూ పోతున్నారు.

ఇప్పటికే 18 నెలలు గడిచిపోయాయి. 2018 జులై 1 నుండి 11వ పిఆర్‌సి 55% ఫిట్‌మెంట్‌తో ఇవ్వాలని జెఏసి పక్షాన కోరాము. పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకొని రాబోయే బడ్జెట్‌లో పిఆర్‌సికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.

2018 జులై 3.144 శాతం, 2019 జనవరి 3.144 శాతం, 2019 జులై 4.280 మూడు విడతలు కలిపి 10.568శాతం బకాయిలు విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కేంద్రం ప్రకటిస్తే జనవరితో కలిపి నాలుగు విడతలు బకాయి అవుతుంది.

ప్రజలందరికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదు. సంఘాలతో చర్చించడం లేదు. నూతన ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం చేస్తుందని లక్షలాదిమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్‌లు, కార్మికులు ఎదురు చూస్తున్నారు.

మార్చిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని తగిన బడ్జెట్ కేటాయింపులు జరపాలని కోరుతూ **మార్చి 3వ తేదీన యుటియఫ్ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సభలు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.**

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తొలగించాలి

ప్రభుత్వం విద్యారంగంలో మార్పులకు శ్రీకారం చుట్టుంది. ముఖ్యమంత్రిగారే స్వయంగా సమీక్షిస్తుండడం మంచి పరిణామం. కానీ పథకాల అమలులో భాగంగా ఉపాధ్యాయుల బోధనేతర పనులు ఎక్కువగా పెడుతున్నారు. ప్రతి రోజు ఆన్‌లైన్‌లో డేటా, ఫోటోలు అప్‌లోడ్‌తో బోధన సమయం వృధా అవుతోంది. దీనివల్ల విద్యార్థులు నష్టపోతున్నారు.

ఆన్‌లైన్ డేటా అప్‌డేట్ పనులు, ఇతర బోధనేతర పనులు ఉపాధ్యాయులకు మినహాయించి గ్రామ సచివాలయ వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌కు కేటాయించాలని కోరుతున్నాము.

నాడు-నేడు నిర్వహణ పనులు స్కూల్ యాజమాన్య కమిటీల ద్వారానే నిర్వహించాలని ఉపాధ్యాయులకు బాధ్యతలు తప్పించాలని కోరుతున్నాం.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో వున్న ఖాళీలను భర్తీచేసేందుకు డిఎస్‌సిని ప్రకటించాలి.

రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూనియర్ కాలేజీలు ఏర్పాటుకు తగిన విధి విధానాలు రూపొందించాలని కోరుతున్నాం.

ఈ రోజు (29.02.2020) జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, విజయవాడ సిటీ ప్రధానకార్యదర్శి వి.కొండలరావు, వి.నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, సిటీ నాయకులు పాల్గొన్నారు.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి